నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
I పోటీపరీక్షల ప్రత్యేకం
శుక్రవారం 13 అక్టోబర్ 2023
నిపుణ
నమస్తే తెలంగాణ
Telangana Today

# సార్వత్రిక ఎన్నికలు.. యుద్ధాలు.. సంస్కరణలు

### రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ

- కొత్తగా ఏర్పడిన దేశం ఎదుర్కొన్న మొదటి సవాల్ భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను పునఃవ్యవస్థీకరించాలన్న కోరిక .
- బ్రిటిష్ కాలంలో దేశం ప్రెసిడెన్సీలు (కలకత్తా, మద్రాసు, బాంబే)గాను, సెంట్రల్ ప్రావిన్స్, బీదర్ వంటి అనేక పెద్ద రాష్ట్రాలుగాను విభజించి ఉండేది.
- దేశంలో అధిక భాగం అనేక సంస్థానాల కింద ఉంది.
- మద్రాసు ప్రెసిడెన్సీలో తమిళం, మలయాళం, కన్నడ, తెలుగు, గోండి, ఒడియా భాషలు మాట్లాడే వారు ఉన్నారు.
- ఒకే భాషను మాట్లాడుతూ పక్క పక్క ప్రాంతాల్లో ఉండే ప్రజలంతా ఒక రాష్ట్రంగా సంఘటిత పరచాలంటూ కోరారు.


**అవి:** 1. సంయుక్త కర్నాటక (మద్రాసు, మైసూరు, బాంబే హైదరాబాద్‌లో కన్నడ మాటాడే ప్రజలు) 2. సంయుక్త మహారాష్ట్ర
3. మహా గుజరాత్ ఉద్యమం
4. ట్రావెన్‌కోర్ – కొచ్చిన్ సంస్థానాల విలీనం
5. సిక్కులకు పంజాబ్

- మతం ఆధారంగా దేశ విభజన జరిగినందున భాష ఆధారంగా రాష్ట్రాలను విభజిస్తే దేశం ముక్కలవుతుందని భయపడ్డారు.
- కాంగ్రెస్ పార్టీ భాషా ప్రాతిపదికపై సంఘటితమై ఉన్నప్పటికీ, ఆ ఆధారంగా దేశాన్ని పునః సంఘటితం చేస్తామని మాట ఇచ్చినప్పటికీ వెంటనే దానికి పూనుకోలేదు.

### రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టం – 1956

- తెలుగు మాట్లాడే ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం తీవ్రమైన ఉద్యమాన్ని చేపట్టారు.
- భాషా ప్రాతిపదిక రాష్ట్రాలకు అనుగుణంగా కాంగ్రెస్ చేసిన తీర్మానాన్ని అమలు చేయాలని వాళ్లు పట్టుబట్టారు.
- బ్రిటిష్ పాలనలో కూడా ఆంధ్ర మహాసభ క్రియాశీలంగా ఉండి, తెలుగు మాట్లాడే ప్రజలను ఒక్కతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేసింది.
- ఈ ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత కూడా కొనసాగింది.




- విన్నపాలు, దరఖాస్తులు, వీధుల్లో కవాతులు, నిరాహార దీక్షలు వంటి పద్ధతులను ఇందుకు ఉపయోగించారు.
- ఈ కోరికను కాంగ్రెస్ వ్యతిరేకించటం వల్లే తెలుగు మాట్లాడే ప్రాంతాల్లో మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కువ స్థానాలను గెలుచుకోలేదు.
- భాషా ప్రాతిపదికన ఉద్యమాన్ని బలపర్చిన పార్టీలు ఎక్కువ స్థానాలను గెలుచుకున్నాయి.
- భాషా ప్రాతిపదిక రాష్ట్రాలకు జవహర్‌లాల్ నెహ్రూ వ్యతిరేకం కాదు.అయితే అందుకు తగిన సమయం కాదని భావించారు.
- తెలుగు మాట్లాడేవారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ నిరాహార దీక్షను చేపట్టారు పొట్టి శ్రీరాములు.
- 58 రోజులు నిరాహార దీక్ష కొనసాగింది. 1952 డిసెంబర్ 15న ఆయన మరణించారు.
- దాంతో ఆంధ్రరాష్ట్రం, తమిళనాడు రాష్ట్రాలను ఏర్పరిచారు.
- 1953 ఆగస్టులో రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ సంఘాన్ని (SRC) వేశారు.

**రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘంలో సభ్యులు :**
1. ఫజల్ ఆలీ
2. కె.ఎమ్. ఫణిక్కర్
3. హృదయ్‌నాథ్ కుంజ్రు

- భాషా ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించవలసిందిగా ఈ సంఘాన్ని కోరారు.
- ఈ సంఘం ఇచ్చిన నివేదిక ఆధారంగా 1956లో పార్లమెంట్ రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చట్టాన్ని ఆమోదించింది.
- SRC ఇచ్చిన నివేదిక ఆధారంగా ఏర్పడిన రాష్ట్రాలు–14, కేంద్రపాలిత ప్రాంతాలు–6
- భాషా ప్రతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేసినప్పుడు అత్యధిక సంఖ్యాకులు మాట్లాడే తమిళం, తెలుగు వంటి భాషలను పరిగణనలోకి తీసుకున్నారు.
- గోండి, సంథాలి లేదా ఓరాన్ వంటి గిరిజన భాషలను పరిగణనలోకి తీసుకోలేదు.
- భాషా ప్రాతిపదిక రాష్ట్రాల పునః వ్యవస్థీకరణ చేయడం అనేది దేశాన్ని బలహీన పర్చలేదు. దేశం బటపడటానికి దోహదం చేసింది.

### రాజకీయ వ్యవస్థలో ఏక పార్టీ ఆధిపత్యం :

- స్వతంత్ర భారతదేశంలో జరిగిన మొదటి మూడు (1952, 1957, 1962) సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది.
- భారతదేశానికి మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ
- ఇతర పార్టీల్లో ఏ పార్టీకి కూడా 11% మించి ఓట్లు రాలేదు.
- మొత్తం పోలైన ఓట్లలో 45%తో కాంగ్రెస్ 70% పైగా స్థానాల్లో గెలుపొందింది.
- కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.
- ఆ విధంగా దేశంలో కాంగ్రెస్ వ్యవస్థ ఏర్పడింది.
- కాంగ్రెస్ అంతర్గతంగా ఉండే బృందాలు పార్టీ లక్ష్యాలతో ఏకీభవించినప్పటికీ, కొన్ని విధానాల విషయంలో విభేదాలుండేవి.
- సభ్యుల ప్రయోజనాలనుబట్టి ఆ బృందాలు వివిధ అంశాలపై వేర్వేరుగా స్పందించేవి.
- దీని వల్ల కాంగ్రెస్ పార్టీ విభిన్న దృక్పథాలు, ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా అనిపించేది.
- కొన్ని సందర్భాల్లో ఈ బృందాలు ఇతర రాజకీయ పార్టీలతో కలిసి నాయకత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నించేవి.
- ఇది పాలనాపక్షంలోపల తన విధానాలను సవరించుకునేందుకు కూడా దోహదం చేసేది.
- ఏకపార్టీ ఆధిపత్యంలో ఉన్న పరిస్థితిలో కూడా కాంగ్రెస్ పార్టీ లోపలే రాజకీయ పోటీ ఉంటూ ఉండేది.
- ఇతర రాజకీయ పార్టీలు క్రమేపీ బలం పుంజుకొని రెండు దశాబ్దాల కాలంలో అధికారానికి పోటీదారుగా ఎదిగాయి.
- ఈ కాలం ప్రధానంగా తొలి సంవత్సరాల్లో ప్రజాస్వామ్యాన్ని సంరక్షించి స్వేచ్ఛాయుత, బహిరంగ పోటీపై ఆధారపడిన బహుళ పార్టీ వ్యవస్థ ఏర్పడటానికి దోహదం చేసింది.
- రాజ్యాంగ చట్రం బలం కారణంగా, స్వాతంత్ర్య ఉద్యమం వేసిన ప్రజాస్వామిక పునాదుల కారణంగా భారతదేశం రాజకీయ బహుళ పార్టీ ప్రజాస్వామ్యంగా ఎదగగలిగాయి.
- అధికారంలో ఉన్న పార్టీలు తరచూ పక్షపాతంతో వ్యవహరించి బహుళపార్టీ ప్రజాస్వామ్యం వేళ్లూనుకుకోకుండా ప్రతిపక్షాలు అణచివేసేవి.
- అదే సమయంలో స్వాతంత్ర్యం పొందిన ఇండోనేషియా, పాకిస్థాన్, చైనా, నైజీరియా వంటి దేశాల అనుభవం కంటే భారతదేశం అనుభవం ఎంతో భిన్నంగా ఉండేది.

### సామాజిక, ఆర్థిక మార్పు

- రాజ్యాంగ సభ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని , హోదా, అవకాశాల్లో సమానత్వాన్ని కోరుకుంది.
- కొత్త రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన నెల రోజులకు ప్రణాళికా సంఘాన్ని ఏర్పరిచారు.
- ప్రణాళికా రచనను నెహ్రూ మంచి ఆర్థిక విధానమే కాకుండా రాజకీయాలుగా కూడా భావించాడు.
- ప్రణాళికాబద్ధ అభివృద్ధి ద్వారా కులం, మతం, ప్రాంతం వంటి విభజన ధోరణులు తగ్గి బలమైన ఆధునిక దేశంగా ఎదుగుతుందని ఆయన ఆశించాడు.
- ఆహార ఉత్పత్తిని పెంచటానికి, రవాణా, ప్రసార రంగాల పెరుగుదలకు, సామాజిక సేవల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చింది.
- భారతదేశం సాధ్యమైనంత తొందరగా పారిశ్రామికీకరణ చెందటానికి కూడా అది శ్రద్ధ వహించింది.
- వ్యవసాయ రంగంలోని మార్పును నెహ్రూ కేవలం ఆర్థిక అంశంగా చూడలేదు.
- గ్రామీణ రంగ రాజకీయ, సామాజిక, ఆర్థిక మార్పుగా పరిగణించాడు.

**నెహ్రూ మొగ్గు చూపిన మూడు ప్రధానాంశాలు :**
1. భూ సంస్కరణ
2. వ్యవసాయ సహకార రంగాలు
3. స్థానిక స్వపరిపాలన

**వీటి ప్రధాన ఉద్దేశం :**
1. దున్నేవాడికి భూమి చెందేలా చేసి మరింత ఉత్పత్తిని పెంచడానికి ప్రోత్సహించటం
2. సహకార సంఘాల ద్వారా ఆర్థికంగా లాభసాటి పరిమాణాన్ని చేరుకోవటం.
3. విత్తనాలు, ఎరువులు, రసాయనాలు వంటి విలువైన ఉత్పాదకాలను అందించటం.
4. స్థానిక ప్రభుత్వాలు భూ సంస్కరణలు అమలయ్యేలా చూడటం.

- భారతదేశమంతటా భూ సంస్కరణలు సరిగ్గా అమలు జరగలేదు.
- జమీందారీ వ్యవస్థను రద్దు చేశారు కానీ భూమిలేని వారికి భూ పంపిణీ జరగలేదు.
- గ్రామీణ ప్రాంతాల్లో ధనికులు, శక్తిమంతులు భూమిలోని అధిక భాగాలపై నియంత్రణ కొనసాగిస్తూనే ఉన్నారు.
- దళితులు ఇంకా భూమి హీనులుగా ఉన్నారు.
- దళితులు వెట్టి చాకిరీ నిర్మూలన, అంటరాని తనం నిషేధం వల్ల ప్రయోజనాలు పొందారు.
- మొదటి పంచవర్ష ప్రణాళికలో పెద్ద ఆనకట్టలు కట్టి విద్యుత్ ఉత్పత్తి, సాగునీటి కల్పనల ద్వారా వ్యవసాయాన్ని వృద్ధి చేయటంపై దృష్టి సారించారు.
- ఆనకట్టల వల్ల వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు రెండూ లబ్ధిపొందాయి.
- వ్యవసాయ ఉత్పత్తి పెరిగినప్పటికీ అది జనాభా అవసరాలకు సరిపోయేటంతగా లేదు.
- రెండవ పంచవర్ష ప్రణాళిక పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చింది.

### విదేశీ విధానం, యుద్ధాలు

- భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలోనే ప్రచ్ఛన్న యుద్ధం మొదలై ప్రపంచమంతా రష్యా కూటమిగా (USSR) లేదా అమెరికా కూటమి (USA) గా విడిపోయింది.
- జవహర్‌లాల్ నెహ్రూ ఏ కూటమిలోను చేరకుండా విదేశీ వ్యవహారంలో స్వతంత్రంగా వ్యవహరించారు.
- అదే సమయంలో స్వాతంత్ర్యం పొందిన ఇండోనేషియా, ఈజిప్టు, యుగోస్లేవియా వంటి దేశాలతో చేతులు కలిపి అలీన విధానాన్ని రూపొందించాడు.
- పొరుగుదేశాలకు సంబంధించి ఒకరి అంతరంగ విషయాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదన్న ‘పంచశీల’ సూత్రాలను నెహ్రూ రూపొందించాడు.

### భారత్ ఎదుర్కొన్న యుద్ధాలు

- 1948, 1965లో కశ్మీర్ విషయంపై
- 1971లో బంగ్లాదేశ్ విషయంపై పాకిస్థాన్‌తో
- 1962లో సరిహద్దు విషయంలో చైనాతో యుద్ధాలు జరిగాయి.
- భారతదేశం ఆ యుద్ధాలకు, ప్రత్యేకించి, 1962 యుద్ధానికి సన్నద్ధం కాకపోవడంతో పెద్ద ఎత్తున ప్రాణనష్టాన్ని ధననష్టాన్ని చవి చూడవలసి వచ్చింది.

### నెహ్రూ తరువాత

- 1964లో నెహ్రూ చనిపోయిన తర్వాత ప్రభుత్వాధి నేతగా ‘‘లాల్ బహదూర్ శాస్త్రి’’ని ఎంపిక చేయడంతో కాంగ్రెస్ మార్పును విజయవంతంగా చేపట్టింది.
- భారతదేశ లక్ష్యాలు, మౌలిక విలువలకు సవాలుగా నిలిచిన అనేక అంశాలతో శాస్త్రి వెంటనే తలపడాల్సి వచ్చింది.
- దక్షిణాదిన DMK చేపట్టిన హిందీ వ్యతిరేక ఉద్యమం దేశ ఐక్యత, సమగ్రతకే ముప్పుగా నిలిచింది.
- ఆహార కొరత, సామాజిక, ఆర్థిక ప్రగతికి ఆటంకంగా మారింది.
- అంతేకాకుండా 1965లో పాకిస్థాన్‌తో యుద్ధం మొదలయ్యింది.
- 1966లో శాస్త్రి అకాల మరణంతో ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ ఎంపికయ్యారు.

### హిందీ వ్యతిరేక ఉద్యమం

- 1963లో అధికార భాషా చట్టాన్ని ఆమోదించినప్పుడు హిందీని మిగిలిన దేశం మీద రుద్దడానికి ఎత్తుగడగా భావించి DMK తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా హిందీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టింది.

### ఈ ఉద్యమంలో భాగంగా చేపట్టినవి

- సమ్మెలు, ధర్నాలు, హర్తాళ్‌లు నిర్వహించారు.
- దిష్టిబొమ్మలు, హిందీ పుస్తకాలు, రాజ్యాంగంలోని పేజీలను తగులబెట్టారు.
- సైన్ బోర్డుల్లో హిందీలో ఉన్న దాని మీద చాలా చోట్ల నలుపురంగు పూశారు.
- కాంగ్రెస్ పార్టీ కూడా హిందీ అనుకూల, వ్యతిరేక శిబిరాలుగా విడిపోయింది.
- దేశ ఐక్యతకే ముప్పువాటిల్లే పరిస్థితి ఎదురయ్యింది.
- అప్పటి ప్రధాని శాస్త్రి హిందీ వ్యతిరేక శిబిరంలోని ఉద్వేగాలను శాంతపర్చడానికి అనేక మినహాయింపులను ప్రకటించారు.

ఆంజనేయులు
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్